GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 188 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 29-12-2024 | పేజీలు : 3

Spot Speed NEWS
MEDIA
న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
రి.నెం. 100/2020
APGVB రోడ్, మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365
మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు,
ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్
Please Subscribe : tmedia.net.in

దొంగ-పోలీస్..

- 2024లో తెలుగు రాష్ట్రాల్లో నేరాల చిట్టా
- కిడ్నాప్ కేసులు 88 శాతం పెరిగాయి
- ఓవరాల్ క్రైం రేట్ 5.2 శాతం తగ్గింది

టి మీడియా, డిసెంబర్ 28 , హైదరాబాద్ బ్యూరో :

ఏడాది చివరికి వచ్చేశాం. తీపి గుర్తులు, అందమైన జ్ఞాపకాలు చాలామందికి ఉంటాయ్. వాళ్లని ఆ ఆనందడోలికల్లో అలా ఉండనిద్దాం. కాని, కొందరి విషయంలో మానని గాయాలు, తలుచుకుంటేనే వణికిపోయేంత దారుణాలు జరిగి ఉంటాయి. వాటి గురించి మాట్లాడుకుందాం. విజయం వల్ల వచ్చే లాభాల కంటే ఓటమి నేర్పే పాఠాలే ఎక్కువన్నట్టు.. సమాజంలో జరుగుతున్న దారుణాలను ఓ కంటకనిపెడితేనే.. బహుశా అలాంటి పరిస్థితి మనకు రాకుండా జాగ్రత్తపడొచ్చు. అవగాహన కల్పించడం అంటే ఇదే. 'ఇదిగో ఫలానా చోట ఇలా నేరం జరిగింది.. రేప్పొద్దున మీకూ ఎదురైతే ఇలా స్పందించండి' అని చెప్పడమే అవేర్‌నెస్. పాము కాటు వేస్తే.. ఆ విషాన్ని విరిచేసే ఔషధం కూడా పాము విషమే. సో, నేరాల నుంచి, మోసాల నుంచి బయటపడాలంటే.. పర్టిక్యులర్‌గా కొన్ని నేరాల గురించి, అవి ఏ పరిస్థితుల్లో జరుగుతున్నాయో తెలుసుకుని తీరాలి. క్రైమ్ రేట్ ఎక్కడ ఎక్కువగా ఉందో అవగాహన పెంచుకోవాలి.

దొంగలున్నారు జాగ్రత్త' అని బోర్డ్ పెడతారు. ఎవరు పెడతారు ఆ బోర్డు? ఇంకెవరు.. పోలీసులే..! దొంగలు ఉన్నారు అని తెలిసీ వారిని పట్టుకోకుండా.. అలా బోర్డులు పెడితే ఏం లాభం? ఈ డౌట్ చాలా మందికి

వచ్చి ఉంటుంది కదా. సో, దీనికి సమాధానం ఏంటంటే.. నేరాలను అదుపు చేయడం అనేది ఆల్‌మోస్ట్ ఇంపాజిబుల్. ఓసారి గూగుల్ చేసి చూడండి. 'జీరో క్రైమ్ కంట్రీ' అని సెర్చ్ చేయండి. ఐస్‌లాండ్, న్యూజిలాండ్, ఐర్లాండ్.. ఇలాంటి దేశాల పేర్లు కనిపిస్తాయి మనకు. అలాగని అక్కడ నేరాలే ఉండవా అంటే.. 'తక్కువ' నేరాలు జరుగుతాయి అని రాసి ఉంటుంది. సో, ఈ భూమ్మీద నేరాలు జరగని ప్రాంతమే లేదు. ఈ భూమ్మీద పుట్టే ప్రతి మనిషికి.. మరో మనిషితో పోలికే లేని వేలిముద్రలు ఎలా పుట్టుకొస్తాయో.. నేరాలు కూడా అలాగే పుట్టుకొస్తాయి. ఎవరు, ఎలా, ఎప్పుడు, ఎక్కడ, ఎందుకు నేరం చేస్తారో ఊహించేంత టెక్నాలజీ, అలాంటి భవిష్యవాణి, వాళ్లను ఆపగలిగేంత శక్తి మన దగ్గర లేదు. సో, 'దొంగలున్నారు జాగ్రత్త' అని బోర్డ్ చూసి, ఎవరికి వాళ్లు అలర్ట్‌గా ఉండడం ఒక్కటే పరిష్కార మార్గం. సో, సమాధానం వచ్చేసిందనుకుంటా.. దొంగలుంటారని తెలిసినా వాళ్లని పట్టుకోకుండా ఎందుకని బోర్డ్ పెడతారో.ఇక అసలు విషయానికొద్దాం. తెలంగాణలో.. పర్టిక్యులర్‌గా హైదరాబాద్‌లో.. ఈ ఏడాది జరిగిన క్రైమ్ రేట్ ఎంతో చూద్దాం. హైదరాబాద్-సైబరాబాద్-రాచకొండ.. ఈ మూడు కమిషనరేట్ల పరిధిలో జరిగిన నేరాలు-ఘోరాలే.. ఓవరాల్ హైదరాబాద్ క్రైమ్ రేట్. ముందుగా హైదరాబాద్ కమిషనరేట్. ఏడాది ప్రశాంతంగానే గడిచింది.. కాని, క్రైమ్ రేట్ పెరిగింది. ఇక్కడో విషయం గుర్తుంచుకోవాలి. నేరాలు పెరిగాయని ఎలా తెలుస్తుంది? ఎఫ్ ఐ ఆర్‌అ యితేనే కదా. అంటే.. కంప్లైంట్ ఇస్తేనే కదా. ఈ కంప్లైంట్ చేయాలనే అవగాహన బాగా పెరిగింది జనాల్లో. నిత్యం ఎక్కడో అక్కడ క్రైమ్ జరుగుతూనే ఉంటుంది. కాని, చాలా కేసులలో కంప్లైంట్స్ చేయరు. బట్.. జనాల్లో అవగాహన పెరుగుతున్న కొద్దీ, ఫ్రెండ్లీ పోలీసింగ్ కారణంగా జనాల్లో ధైర్యం వస్తున్నకొద్దీ.. నిర్భయంగా పోలీస్ స్టేషన్లకు వెళ్లి ఫిర్యాదులు చేస్తున్నారు. అందుకే, ప్రతి ఏటా క్రైమ్ రేట్ పెరుగుతోందే తప్ప తగ్గడం లేదు.సపోజ్ హైదరాబాద్ కమిషనరేట్ పరిధినే తీసుకుంటే.. ఈ ఏడాది 35వేల 944 ఎఫ్ఐఆర్‌లు రిజిస్టర్ అయ్యాయి. గతేడాది కంటే 45 శాతం ఎఫ్ఐఆర్‌ల నమోదు పెరిగింది. హత్యలు 13 శాతం తగ్గడంతో పాటు హత్యాయత్నం కేసులు కూడా తగ్గాయి. బట్.. కిడ్నాప్ కేసులు 88 శాతం పెరిగాయి. మహిళలు, ఆడపిల్లలు, పిల్లల విషయంలో కాస్త అప్రమత్తంగా ఉండడమే బెటర్ అని సూచిస్తోంది ఈ ఇయర్ డేటా. అందరూ అత్యంత జాగ్రత్తగా ఉండాల్సింది డిజిటల్ అరెస్టులు గురించి. ఇదీ సైబర్ నేరాల్లో ఒక భాగం. ఈ సైబర్ నేరాల గురించి కాసేపట్లో డిటైల్డ్‌గా చెప్పుకుందాం. ఇక ఈ ఏడాది ఆస్తులకు సంబంధించిన కేసులు 67 శాతం పెరిగాయి. మరీ ముఖ్యంగా రియల్ ఎస్టేట్ మోసాలు ఈ ఏడాది బాగా పెరిగాయి. డిపాజిట్ పేర్లతో, ప్రీ లాంచింగ్ ఆఫర్లతో జనాల్ని ముంచేశాయి కొన్ని రియల్ ఎస్టేట్ సంస్థలు. స్కీమ్స్‌లో, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెడితే భారీ లాభాలు వస్తాయని మాయ చేసి కోట్లు దోచేశారు. ఒక్క సైబరాబాద్ పరిధిలోనే.. 3వేల కోట్లు, హైదరాబాద్ పరిధిలో వెయ్యి కోట్లు దోచేశారు. బాధాకరమైన విషయం ఏంటంటే.. పోలీసులు అరెస్ట్‌లైతే చేయగలుగుతున్నారు గానీ.. రికవరీ చేయలేకపోతున్నారు. దోచేసిన డబ్బును విచ్చలవిడిగా ఖర్చు పెట్టేస్తుండడంతో రికవరీ జరగడంలేదు. పైగా.. వాళ్లే బెయిల్ మీద బయటకు వచ్చి మళ్లీ నేరాలకు పాల్పడుతున్నారు. సో, ఇప్పటికైనా ప్రీ లాంచింగ్ పేరు చెప్పి ఇల్లు కట్టిస్తామని చెబితే నమ్మకండి. అందమైన బ్రోచర్లు చూసి ఊరు పేరు లేని రియల్ ఎస్టేట్ సంస్థల దగ్గరికి వెళ్లకండి. చిన్న పెట్టుబడితో బోలెడు లాభాలు చూపిస్తామంటే.. నమ్మి బుట్టలో పడకండి.ఇక రాచకొండ పోలీస్ కమిషనరేట్. ఇక్కడ జరిగిన నేరాలు తక్కువ.. సైబర్ మోసాలు ఎక్కువ. లాస్ట్ ఇయర్‌తో కంపేర్ చేస్తే నేరాలు 4 శాతం పెరిగాయి.

మిగతా 3లో..

పొలంలోనే రైతు కుటుంబం ఉరి

- కన్నీరు పెట్టిస్తున్న నలుగురి మృతి!

టి మీడియా, డిసెంబర్ 28 ,పులివెందుల :

రైతన్న కంట కన్నీరు ఆగడం లేదు.. ఎక్కడో ఒకచోట ఏదో ఒక రైతు కుటుంబం ఆత్మహత్య చేసుకుంటూనే ఉంటుంది. వేసిన పంటకు గిట్టుబాటు లేక, చేసిన కష్టం తీరక, అప్పుల బాధతో అశువులు బాస్తున్నారు. అలాంటి సంఘటన ఇప్పుడు కడప జిల్లాలో జరిగింది. ఓ రైతు కుటుంబం తాను సాగు చేస్తున్న పొలంలోనే ఉరి వేసుకుని ప్రాణాలను విడిచింది. ఈ హృదయ విధారకమైన సంఘటన ఆ గ్రామంలో విషాదఛాయలను నింపింది.కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలంలో అప్పుల బాధ తాళలేక రైతు కుటుంబం ఆత్మహత్య చేసుకుంది.. మృతుడు నాగేంద్ర ఆయన భార్య వాణి, పిల్లలు గాయత్రి, భార్గవ్ నలుగురు పొలంలో ఉరి వేసుకుని ప్రాణాలు కోల్పోయారు. వారు సాగు చేస్తున్న పొలంలోనే ఉరి వేసుకొని చనిపోవడంతో ఆ గ్రామం అంతా వారి మృతితో విషాదఛాయలు అలముకున్నాయి. ప్రస్తుతం రైతు నాగేంద్ర కౌర్ర పంటను సాగు చేస్తున్నారు. అంతేకాక మరో ఒకటిన్నర ఎకరా భూమిలో చీని పంటను సాగు చేస్తున్నాడు. వాటితో పాటు మరో 15 ఎకరాలను కౌలుకు తీసుకుని 8 ఏళ్లుగా వివిధ రకాల పంటలను సాగు చేస్తూ, తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.అయితే ఎన్ని

చేసినా దిగుబడి వస్తే రేటు లేకపోవడం రేటు ఉన్నప్పుడు దిగుబడి లేకపోవడంతో, ప్రతిసారీ నష్టాలను చవిచూడాల్సి వచ్చింది ఆ రైతుకు. అంతే ఇన్నేళ్లు చేసిన కష్టం ఫలితం ఇవ్వకపోవడంతో చేసేదేమీలేక ప్రాణాలు విడిచాడు. పంట కోసం చేసిన అప్పులు ఎక్కువ అవడంతో కుటుంబంతో సహా తన సాగు చేస్తున్న పొలంలోనే ఉరి వేసుకుని చనిపోయారు. ఈ ఘటనకు సంబంధించిన సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.ఏది ఏమైనా రైతు కష్టం తీరనిది.. ప్రతి ఒక్క రైతు ఎంతో కష్టపడి పంటను పండిస్తాడు. కానీ దిగుబడి వచ్చే సమయానికి రేటు లేకపోవడం, రేటు ఉన్న సమయంలో దిగుబడి లేకపోవడంతో రైతు కంట కన్నీరు మాత్రం ఆగడం లేదు.

వైఎస్సార్సీపీ రాజ్యం అనుకుంటున్నారా?

- తోలు తీసి కూర్చోపెడతా ఖబడ్దార్
- ఎంపీడీవో జవహర్‌బాబుకు పవన్ కల్యాణ్ పరామర్శ
- ధైర్యంగా ఉండాలని భరోసా

టి మీడియా, డిసెంబర్ 28 ,కడప:

వైఎస్సార్సీపీ నాయకులు ఇంకా అధికారం మదంతో తల పొగరు నెత్తికెక్కి వ్యవహరిస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై వారి పొగరు దించి తాట తీసి కింద కూర్చోబెడతామని? హెచ్చరించారు. అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుపై వైఎస్సార్సీపీ నేత సుదర్శన్ రెడ్డి దాడి చేయడాని పవన్ కల్యాణ్ ఖండించారు. కడప రిమ్స్?లో చికిత్స పొందుతున్న జవహర్ బాబును పవన్ కల్యాణ్? పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.రాయలసీమలో వైఎస్సార్సీపీ నాయకులకు అధికారులపై దాడి చేయడం పరిపాటిగా మారిందని ఈ కూటమి ప్రభుత్వంలో ఇలాంటివి పునరావృతం అయితే చర్యలు కఠినంగా ఉంటాయని స్పష్టం చేశారు. ఎంపీడీవోపై దాడి చేసిన వైఎస్సార్సీపీ నేతకు ఎలాంటి కఠిన శిక్షలు పడాలో కూటమి ప్రభుత్వం గట్టి నిర్ణయం తీసుకుంటుందని పవన్ కల్యాణ్ తెలిపారు. దళితుడైన ఎంపీడీవోపై వైఎస్సార్సీపీ నాయకులు దాడి చేశారంటే ఏమనుకోవాలని ప్రశ్నించారు. అధికార

దాహంతో అనధికార పెత్తనం చెలాయించాలని ఆధిపత్య ధోరణితో ఆ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఇది వైఎస్సార్సీపీకి రాజ్యం అనుకుంటున్నారా?

తోలు తీసి కూర్చోపెడతా ఖబడ్దార్ : పవన్ కల్యాణ్

వైఎస్సార్సీపీకి 11 సీట్లు వచ్చిన ఇంకా బుద్ధి రాలేదని ఆగ్రహించారు. కళ్లు నెత్తికెక్కిన వైఎస్సార్సీపీ నేతల ఆగడాలకు కచ్చితంగా ముక్కుతాడు వేస్తామని స్పష్టం చేశారు. ఎంపీడీవోపై దాడి చేసిన వారు పరారీలో ఉన్నారని వారందరిని వెంటనే పట్టుకోవాలని జిల్లా ఎస్పీని ఆదేశించినట్లు పవన్ కల్యాణ్? తెలిపారు. ముందు ఇలాంటి ఘటనలు జరిగితే సహించేది లేదని తేల్చిచెప్పారు. కడప రిమ్స్?లో ఎంపీడీవోని పరామర్శించిన అనంతరం పవన్ కల్యాణ్? అన్నమయ్య జిల్లా గాలివీడుకు బయలుదేరి వెళ్లారు. గాలివీడు ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఘటనను ఆయన పరిశీలించారు.అనేకమంది అధికారులపై దాడులు చరిత్ర అతనిది: ఎంపీడీవోపై దాడి చేసిన సుదర్శన్ రెడ్డి గతంలో కూడా అనేకమంది అధికారుల పైన దాడులు చేసిన చరిత్ర ఉందని పవన్ మండిపడ్డారు. గతంలో కూడా అదే గాలివీడు ఎంపీడీవోగా పనిచేస్తున్న ప్రతాప్ పైన సుదర్శన్ రెడ్డి దాడి చేశాడని, శ్రీనివాసరెడ్డి పైన దాడి చేశారని గుర్తు చేశారు. మరో అధికారి నాయక్ పైన కూడా దాడి చేసిన చరిత్ర అతనిది అన్నారు. న్యాయవాదిగా ఉన్న సుదర్శన్ రెడ్డి ఇలాంటి దాడులు చేసి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ వారిని కట్టడి చేయాల్సింది పోయి ప్రభుత్వం మీద విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ కులాలకు సంబంధించిన అధికారులపై దాడులు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. పోలీసులే కాదు జనం కూడా ఇలాంటి దాడులపై స్పందించాలని పవన్ విజ్ఞప్తి చేశారు.రైతు కుటుంబం ఆత్మహత్య ఘటనపై పవన్ స్పందన: అలానే పులివెందుల నియోజకవర్గంలో ఈ రోజు ఓ రైతు కుటుంబం ఆత్మహత్య చేసుకున్న ఘటనపై పవన్ కల్యాణ్ స్పందించారు. ఒక రైతు కుటుంబం ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఆ రైతు కుటుంబం ఆత్మహత్య పై విచారణ జరుగుతోందని తెలిపారు. రెండు రోజుల క్రితం రైతు తన భూమి మ్యుటేషన్ పెట్టుకున్నారని అన్నారు. ఈ ఘటన ఎలాంటి పరిస్థితుల్లో జరిగిందో నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటామని పూర్తి వివరాలు తెలుసుకున్నాక ఏం చేయాలో అది చేస్తామని పవన్ కల్యాణ్ అన్నారు.

అసెంబ్లీ క్యాలెండర్ విడుదల

- ప్రముఖుల చిత్రాలు, చరిత్రతో సరికొత్తగా

టి మీడియా, డిసెంబర్ 28 ,అమరావతి:

అసెంబ్లీ క్యాలెండర్?ను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు - రాజ్యాంగ రచనలో భాగస్వామ్యులైన తెలుగు ప్రముఖులను గుర్తు చేసిన సీఎంభారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా ఆనాటి రాజ్యాంగ రచనలో భాగస్వామ్యులైన తెలుగు ప్రముఖులను స్మరించుకునేలా 2025వ సంవత్సరానికి రూపొందించిన నూతన క్యాలెండర్?ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లిలోని నివాసంలో ఆవిష్కరించారు.

క్యాలెండర్?లో ప్రచురించిన ఒక్కో ప్రముఖుడి గొప్పతనాన్ని ముఖ్యమంత్రి ఈ కార్యక్రమంలో మరోసారి గుర్తు చేశారు.గో బ్యాక్ సైమన్' అంటూ తెల్లదొరలను ఎదిరించి స్వాతంత్ర్య ఉద్యమంలో తెగువ చూపిన తెలుగు ధీరుడు టంగుటూరి ప్రకాశం పంతులు భారత రాజ్యాంగ రచనలోనూ అంతే చొరవ కనబరిచారని చంద్రబాబు కొనియాడారు. టంగుటూరి రాజ్యాంగంలోని ప్రధానమైన స్థానిక సంస్థలు, గవర్నర్ విచక్షణ అధికారాలు వంటి అంశాలను రూపొందించడంలో సహాయ సహకారాలు అందించారని కీర్తించారు.భోగరాజు పట్టాభి సీతారామయ్య రాజ్యాంగ సభ సంప్రదింపుల కమిటీలో సభ్యుడిగా సేవలు అందించారని, దిల్లీలో పరిపాలన %-% శాసనసభ వ్యవస్థపై సిఫార్సులు చేసిన కేంద్రపాలిత ప్రాంతాల కమిటీకి నేతృత్వం వహించారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ జాతీయ భాష, న్యాయ వ్యవస్థ స్వాతంత్ర్యం, మానవ అక్రమ రవాణాపై చేసిన కీలక సూచనలను రాజ్యాంగ సభ ఆమోదించారని అన్నారు. భూ సేకరణకు నష్ట పరిహారం చెల్లించేలా నిబంధన తీసుకురావడంతో పాటు పాఠశాలలు, దేవాలయాల్లో ఎక్కడా వివక్ష ఉండకూడదని మతం, జాతి, కులం, లింగం ఆధారంగా నిరాదరణ చూపించకుండా నిబంధన రూపొందించాలని వీసీ కేశవరావు రాజ్యాంగసభలో ప్రతిపాదించారని గుర్తు చేశారు.నీలం సంజీవరెడ్డి, కల్లూరు సుబ్బారావు, రాజా శ్వేతా చలపతి రామకృష్ణరంగారావు రాజ్యాంగ రూపకల్పనలో అందించిన సహకారాన్ని మరువలేమని ముఖ్యమంత్రి అన్నారు. రాజ్యాంగ రచనలో అద్వితీయమైన సేవలందించిన తెలుగు ప్రముఖులు టంగుటూరి ప్రకాశం పంతులు, భోగరాజు పట్టాభి సీతారామయ్య, అల్లాడి కృష్ణస్వామి, కల్లూరు సుబ్బారావు, కళా వెంకట రావు, ఆచార్య ఎన్ జీ రంగా, మొసలికంటి తిరుమల రావు, రాజా శ్వేతా చలపతి రామకృష్ణ రంగారావు, మోటూరి సత్యనారాయణ, దుర్గాబాయి దేశ్ ముఖ్, నీలం సంజీవ రెడ్డి, వీసీ కేశవరావు చిత్ర పటాలతో పాటు, ఆనాడు సభలో వారు చేసిన ప్రసంగాంశాలను లభ్యమైన మేరకు ఈ క్యాలెండర్?లో పొందుపరచారు.

ఆర్థిక సంస్కర్తకు కన్నీటి వీడ్కోలు

- ప్రభుత్వ లాంఛనాలతో మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు

టి మీడియా, డిసెంబర్ 28,దిల్లీ :

భారత ఆర్థిక సంస్కరణల రూపశిల్పి, మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చివరి మజిలీ ముగిసింది. దిల్లీలోని నిగమ్ బోధ్ ఘాట్ లో మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. కేంద్ర ప్రభుత్వ అధికారలాంఛనాలతో మన్మోహన్ పార్థివదేహానికి అధికారులు అంత్యక్రియలను పూర్తిచేశారు. అంతిమ సంస్కారాలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్?దీప్ ధన్ ఖడ్ , ప్రధాని నరేంద్ర మోదీ, భూటాన్ రాజు, లోక్?సభ స్పీకర్ ఓంబిర్లా సహా ఇతర కేంద్రమంత్రులు హాజరయ్యారు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, సోనియా, రాహుల్?తో పాటు ఆ పార్టీ పాలిత రాష్ట్రాల సీఎంలు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.వారంతా వరుసగా మన్మోహన్ పార్థివదేహానికి సైనిక లాంఛనాల నడుమ పుష్పగుచ్ఛాలు సమర్పించారు. అనంతరం మన్మోహన్ పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పుష్పగుచ్ఛం సమర్పించి సెల్యూట్ చేశారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ తో పాటు త్రివిధ దళాధిపతులు మన్మోహన్ భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించారు. తర్వాత గౌరవ వందనం చేసిన త్రివిధదళాల అధికారులు పేటికపై ఉన్న పూలు, జాతీయ జెండాను తొలగించారు. మన్మోహన్ బంధువులు, మతపెద్దలతో పాటు రాహుల్ గాంధీ పాడే మోస్తూ నిగమ్ బోధ్ ఘాట్ లో చితి వద్దకు తీసుకెళ్లారు. అక్కడ సిక్కు మత సంప్రదాయాల ప్రకారం ప్రార్థనలు నిర్వహించిన అనంతరం చితిని పేర్చి పార్థివదేహాన్ని దహనం చేశారు

ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో పార్థివ దేహం

అంతకుముందు ప్రజల సందర్శనార్థం మన్మోహన్ సింగ్

పార్థివదేహాన్ని ఆయన నివాసం నుంచి ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తరలించారు. అక్కడ మన్మోహన్ సింగ్ భౌతిక కాయానికి కాంగ్రెస్ నేతలు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ తదితరులు నివాళులర్పించారు. అలాగే మన్మోహన్ పార్థివ దేహానికి ఆయన భార్య, కుటుంబ సభ్యులు సైతం నివాళు లర్పించారు.

జో బైడెన్ సంతాపం

మన్మోహన్ సింగ్ మృతికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం తెలిపారు. అమెరికా, భారత్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారని బైడెన్ కొనియాడారు. మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్ సింగ్, కుటుంబసభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ మేరకు వైట్ హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.

ప్రముఖుల నివాళులు

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి దిల్లీలోని ఎయిమ్స్ లో కన్నుమూశారు. అనంతరం మన్మోహన్ పార్థివదేహాన్ని దిల్లీలోని ఆయన నివాసానికి తరలించారు. అక్కడే శుక్రవారం అంతా ఉంచారు. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి జగ్ దీప్ ధన్ ఖడ్, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, సోనియా గాంధీ సహా ఇతర పార్టీల నాయకులు మన్మోహన్ భౌతికకాయానికి నివాళు లర్పించారు. శనివారం ఉదయం ప్రజల సందర్శనార్థం మన్మోహన్ పార్థివదేహాన్ని ఏఐసీసీ కార్యాలయానికి తరలించారు.

ప్రధానిగా పదేళ్లు

దేశానికి 13వ ప్రధానిగా మన్మోహన్ సింగ్ పనిచేశారు. 2004-2014 మధ్య భారత ప్రధానిగా మన్మోహన్ సింగ్ సేవలందించారు. ప్రస్తుత పాకిస్థాన్ లోని పంజాబ్ లో 1932 సెప్టెంబర్ 26న మన్మోహన్ సింగ్ జన్మించారు. విభజన సమయంలో ఆయన కుటుంబం భారత్ కు వచ్చింది. మన్మోహన్ 1982-85 మధ్య ఆర్బీఐ గవర్నర్ గా, 1991-96 మధ్య పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా పనిచేశారు.

కీలక సంస్కరణలు

మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ఎల్పీజీ సంస్కరణలు ప్రవేశపెట్టారు. 1998-2004 మధ్య రాజ్యసభ ప్రతిపక్ష నేతగా పనిచేశారు. సుమారు 33 ఏళ్లు రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. అంతేకాకుండా యూజీసీ ఛైర్మన్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్ గానూ మన్మోహన్ సేవలందించారు.

పురస్కారాలు మన్మోహన్ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1987లో పద్మవిభూషణ్ పురస్కారాన్ని ఇచ్చింది. 2017లో మన్మోహన్ సింగ్‌ను ఇందిరా గాంధీ బహుమతి వరించింది. 1993, 94 ఉత్తమ ఆర్థికమంత్రిగా యూరో మనీ అవార్డు అందుకున్నారు మన్మోహన్. 2010లో ఆయనకు వరల్డ్ స్టేట్స్‌మెన్ అవార్డు వరించింది.

పవన్ మన్యం పర్యటన

అంతాతానైన(నకిలీ) ఐపిఎస్

టి మీడియా, డిసెంబర్ 28 ,అమరావతి:

డిసెంబర్ 20న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. మన్యం జిల్లాలో పర్యటించారు. ఈ క్రమంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు పోలీసులు. పవన్ రక్షణ కోసం జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో సాగిన భద్రతా వలయంలోకి పోలీసుల ముసుగులో ఒక నకిలీ ఐపిఎస్ ప్రవేశించి హల్‌చల్ చేశాడు. ఐపీఎస్ యూనిఫామ్‌లో ఉన్న ఆ అధికారి ఎవరో ఎవరికీ అర్థం కాలేదు. కానీ ఐపిఎస్ యూనిఫామ్‌లో ఉండటంతో డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు నకిలీ ఐపిఎస్‌కు పోలీస్ మాన్యువల్ ప్రకారం మర్యాదలు కూడా చేశారు. ఆ నకిలీ ఐపిఎస్ కొంతసేపు పవన్ టూర్‌లో డ్యూటీ కూడా చేశాడు. ట్రాఫిక్ కంట్రోల్ కోసం క్రింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడంతో పాటు ఎస్సై, సిఐలకు భాద్యతలు అప్పగించాడు. ఈ చేసిన హడావుడికి అంతా హడలెత్తిపోయారు. కొందరు ఎస్సైలు, సీఐలు ఈయనతో ఫోటోలు కూడా దిగారు. ఎట్టకేలకు పవన్ కల్యాణ్ టూర్ ఏజెన్సీ ప్రాంతంలో ప్రశాంతంగా ముగియటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. ఈ నకిలీ ఐపిఎస్ తమ గ్రామానికి చెందిన పలు సోషల్ మీడియా ఫ్లాట్ ఫారమ్స్‌లో పవన్ కల్యాణ్ టూర్‌లో దిగిన తన ఫోటోలను షేర్ చేశాడు. దీంతో ఆ గ్రామస్తులు అతని ఫోటోలను మరిన్ని గ్రూప్స్‌లో షేర్ చేశారు. అలా తిరిగి తిరిగి చివరకు ఆ ఫోటోలు పోలీసుల వద్దకు చేరుకున్నాయి. దీంతో పోలీసులకు అనుమానం వచ్చి ఎంక్వయిరీ చేయగా అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి .పవన్ కల్యాణ్ టూర్‌లో ఐపిఎస్ యూనిఫారమ్‌లో ఉన్న వ్యక్తి నకిలీ ఐపిఎస్ అని తేల్చారు. అతను బలివాడ సూర్య ప్రకాష్ అని, విజయనగరం మండలం ముడిదాంలో నివాసముంటున్నట్లు నిర్ధారించారు. దత్తిరాజేరు మండలం గడసాంకు చెందిన సూర్య ప్రకాష్ తన సొంత గ్రామంలో ఉన్న భూతగాధాల నేపథ్యంలో వారిని బెదిరించినందుకు ఐపిఎస్ అవతారం ఎత్తినట్లు, అందుకు పవన్ కళ్యాణ్ టూర్‌ను అనువుగా ఎంచుకున్నట్లు నిర్ధారించారు. పవన్ కళ్యాణ్ ప్రోగ్రాంలో ఎక్కువ మంది ఉండడంతో పాటు తను డ్యూటీ చేసిన బిల్డప్ కూడా ఇవ్వొచ్చని, ఆ పర్యటనలో తాను డ్యూటీ చేస్తే అందరూ కచ్చితంగా తనను ఐపిఎస్ అనుకుంటారని పవన్ కళ్యాణ్ పర్యటనను ఎంచుకున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు పోలీసులు. ప్రస్తుతానికి నకిలీ ఐపిఎస్ సూర్యప్రకాష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. అయితే ఈ ఘటనపై పవన్ కళ్యాణ్ అభిమానులు తీవ్ర ఆగ్రహం, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నకిలీ ఐపీఎస్ మాదిరిగానే మావోయిస్టులు చొరబడితే తమ నాయకుడు పరిస్థితి ఏంటని, పోలీసుల భద్రత ఇంత దొల్లతనంగా ఉంటే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా ఇటీవల తమ అభిమాన నాయకుడికి బెదిరింపు కాల్స్ వచ్చాయని, అలా వచ్చిన తర్వాత అయినా అప్రమత్తవ్వకుండా పోలీసులు ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా? అని నిలదీస్తున్నారు. ఇదే విషయం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతుంది.

బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు

టీ మీడియా, డిసెంబరు 28,వనపర్తి బ్యూరో :

సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్ సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో మిషన్ శక్తి లో భాగంగా శనివారం కొత్తకోట మండలం అమడ బాకుల కస్తూరిబా గాంధీ పాఠశాలలో అదే విధంగా సంకిరెడ్డిపల్లి గ్రామంలోని మైనార్టీ గురుకుల ఇంటర్మీడియట్ విద్యార్థులకు భేటీ బచావో భేటీ పడావో, మహిళా చట్టాలు, టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ అవగాహన కార్యక్రమానికి జిల్లా మహిళా సాధికారిక కేంద్రం సిబ్బంది హాజరై మాట్లాడారు. విద్యార్థులకు బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలలపై జరిగే లైంగిక వేధింపులు, చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. సోషల్ మీడియాలో వాట్సాప్ ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్ ద్వారా చాలామంది సైబర్ నేరగాళ్లు ఫోన్లకు వివిధ లింకులు పంపించి అకౌంట్లో ఉన్నటువంటి డబ్బులను కాజేస్తారని తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇలాంటి సమయంలోనే విద్యార్థులు సంఘటన జరిగిన వెంబడి 1930 నెంబర్ కి కాల్ చేయడం వల్ల సైబర్ నేరాలు నుండి రక్షించబడుతుందని అన్నారు. పోక్సో చట్టం పైన విద్యార్థులు అమ్మాయిలకు ఇబ్బందుల గురి చేసినట్లయితే చట్టం ప్రకారం కఠినమైన శిక్షలు ఉంటాయని చెప్పారు. అలాగే టోల్ ఫ్రీ నెంబర్స్ 1098, 100, 181, 14567, 1930 తదితర టోల్ ఫ్రీ నెంబర్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిట్రసి సుమ, జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి, మిషన్ పరివర్తన కోఆర్డినేటర్ సాయి లీల, కొత్తకోట ఎంఈఓ కృష్ణయ్య, కేజీబీవీ టీచర్, విద్యార్థులు పాల్గొన్నారు.

రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 28, వనపర్తి బ్యూరో :

హైదరాబాదులో నాగర్ కర్నూల్ రాష్ట్ర బిజెపి నాయకులు జక్క రఘునందన్ రెడ్డి కుమారుడు రిసెప్షన్ లో పాల్గొన్న ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి రాష్ట్ర మాజీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ రెడ్డి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ దివాకర్ యాదవ్, వనపర్తి జిల్లా అఖిల్ గౌడ్ , రోహిత్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేత

టీ మీడియా, డిసెంబర్ 28 ,ఆత్మకూరు :

వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం పిన్నంచర్ల గ్రామంలో గ్రామ పెద్దలు చంద్రశేఖర్ రెడ్డి వందనమ్మ కుమారుడు ఎన్ఆర్ఐ కృష్ణబాబు స్థానిక మండల పరిషత్ పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రంలలో విద్యార్థులకు శనివారం రోజు క్రీడా సామాగ్రిని అందజేశారు. విద్యార్థులు కష్టపడి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అదేవిధంగా చదువుతోపాటు క్రీడలో రాణించాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీహెచ్ఎస్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ ప్రైమర్ స్కూల్ హెచ్ఎం అనురాధ మరియు ఉపాధ్యాయులు. విద్యార్థినీ విద్యార్థినులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే త్వరగా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్

టీ మీడియా, డిసెంబర్ 28, వనపర్తి బ్యూరో :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో తప్పులు లేకుండా చూసుకోవాలని, సర్వేను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శనివారం వనపర్తి మండల పరిధిలో కిష్టగిరి, పెద్దగూడెం తండాలో జరుగుచున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒక్కో సర్వేయర్ రోజుకు కనీసం 30 ఇళ్ళు పూర్తి చేయాలని ఆన్లైన్ లో డేటా నింపేటప్పుడు తప్పులు చేయవద్దని సిబ్బందిని సూచించారు. సర్వే చేసేటప్పుడు కుటుంబ సభ్యుల వివరాలు ఏమైనా తప్పులు ఉంటే సరి చేయాలని చెప్పారు. యాప్ లో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. కొత్త వార్డ్ ఆఫీసర్లకు ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై శిక్షణ కొత్తగా నియామకం అయిన వార్డ్ ఆఫీసర్స్ కు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సమక్షంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బందికి ఇందిరమ్మ ఇండ్ల సర్వే, ప్రాపర్టీ టాక్స్ వసూళ్లపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈడిఎం విజయ్, ఆర్వో అనిల్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

టీ మీడియా, డిసెంబర్ 28, వనపర్తి బ్యూరో :

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, సర్వే చేస్తున్న సిబ్బందితో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే అషామాషిగా చేయవద్దని, నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యే విధంగా సర్వే జరగాలని ఆదేశించారు. అర్హత ఉన్న వారికి కాకుండా అనర్హులకు లబ్ధి చేకూర్చే విధంగా తప్పులు చేస్తే మాత్రం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సర్వే చేసే ముందు రోజు దరఖాస్తుదారునికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న ఇల్లు ఫోటో అందులో ఉన్న మౌలిక వసతుల ఫోటో తీసుకోవాలని, అదేవిధంగా కొత్తగా ఇల్లు నిర్మించుకొనున్న ఖాళీ స్థలం ఫోటో తీసుకొని జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు . స్వంత స్థలం కాకుండా ప్రభుత్వ స్థలం చూపిస్తే అంగీకరించవద్దని సూచించారు. సర్వే అనేది చాలా నాణ్యతతో కూడినదై ఉండాలని ఆదేశించారు. సర్వే సకాలంలో పూర్తి చేయాలని, అదే సమయంలో నాణ్యతతో కూడినదై ఉండాలని ఆదేశించారు. లాగిన్ లు తీసుకొని సర్వే చేయకుండా ఉన్న సిబ్బంది పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇప్పటి వరకు లక్ష్యం మేరకు సర్వే పూర్తి చేయని మండల అధికారులపై కలక్టర్ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. డిసెంబర్ 27 నాటికి వనపర్తి జిల్లాలో 84141 దరఖాస్తులు సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జడ్పి సీఈఓ యాదయ్య, డి.పి. ఓ సురేష్, హౌసింగ్ డి.ఈ విటోబా, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు చాలా ఉన్నాయి

- అల్లు అర్జున్ అరెస్టు పై పవన్ కల్యాణ్
- నకిలీ ఐపీఎస్ అధికారి వ్యవహారంపై వ్యాఖ్యలు

టి మీడియా, డిసెంబర్ 28కడప:

అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో జవహర్‌బాబుపై దాడి జరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఆయన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరామర్శించి దాడి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవన్ మీడియాతో మాట్లాడారు. అనంతరం ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. బాధ్యులను వదిలిపెట్టమని హెచ్చరికలు జారీ చేశారు. ఈ తరుణంలో అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారంపై మీడియా ప్రతినిధులు అడగగా ఆయన స్పందించారు. సమస్యలు చాలా ఉన్నాయని, సినిమా అనేది చిన్న సమస్యని అన్నారు. బాధితుడి పరామర్శకు వచ్చినప్పుడు ఇలాంటివి మాట్లాడడం సరికాదని హితువు పలికారు. భద్రత బాధ్యత పోలీసులదే : పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనలో నకిలీ ఐపీఎస్ అధికారి వ్యవహారంపై కూడా పవన్ కల్యాణ్ స్పందించారు. నకిలీ ఐపీఎస్ ఎలా వచ్చాడనేది ఉన్నతాధికారులు చూసుకోవాలని, ఆ బాధ్యత ఇంటెలిజెన్స్, డీజీపీ, హోంమంత్రిదేనని అన్నారు. తనకు పని చేయడం ఒక్కటే తెలుసని, తన భద్రత బాధ్యతలు చూసుకోవాల్సిన బాధ్యత పోలీసు పెద్దలదేనని తెలిపారు. ఈ అంశంపై తన పేషీ అధికారులు డీజీపీ దృష్టికి తీసుకెళ్లారని, ఈ విషయంపై తాను కూడా డీజీపీతో మాట్లాడతానని వివరించారు. అభిమానులపై పవన్ అసహనం : ఇదిలా ఉండగా, పవన్ కల్యాణ్‌ని చూసేందుకు అక్కడికి వచ్చిన పలువురు ఆయన అభిమానులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఆయన సీరియస్‌గా మీడియాతో మాట్లాడుతున్న సమయంలో 'ఓజీ ఓజీ ఓజీ' అంటూ స్లోగన్లు చేశారు. దీనిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఏంటయ్యా మీరు. ఎప్పుడు ఏ స్లోగన్ ఇవ్వాలో మీకు తెలియదు. పక్కకు రండి" అంటూ వారిపై అసహనం వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ ప్రస్తుతం రాజకీయాల్లో చాలా బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వరుస మీటింగ్స్, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. మరోవైపు, దర్శక, నిర్మాతలకు ఇబ్బందులు కలగకుండా ఇప్పటికే పట్టాలెక్కించిన సినిమాలను పూర్తి చేసే పనిలో ఉన్నారు. తన తదుపరి చిత్రాలు ఓజీ, హరిహర వీరమల్లు షఉట్స్‌లో వీలు కుదిరినప్పుడు హాజరవుతున్నారు. సుజీత్ దర్శకత్వంలో పవన్ నటిస్తోన్న చిత్రమే ఓజీ. యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్‌గా ఇది సిద్ధం అవుతోంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై దానయ్య నిర్మిస్తున్నారు

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- సర్వే ,ల్యాండ్ రికార్డ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగాఆశయ్య, భాస్కర్

టీ మీడియా, డిసెంబర్ ,28, వనపర్తి బ్యూరో :

సర్వే ల్యాండ్ రికార్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీఎన్జీవోస్ యూనియన్ వనపర్తి జిల్లా సెక్రటరీ.రాజు,సర్వే శాఖ జోగులాంబ జోన్ ఎలక్షన్ ఆఫీసర్. రాఘవేందర్ లు అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ సర్వే ల్యాండ్ రికార్డ్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టీఎన్జీవోస్ యూనియన్ వనపర్తి జిల్లా సెక్రటరీ.రాజు, సర్వే శాఖ జోగులాంబ జోన్ ఎలక్షన్ ఆఫీసర్ రాఘవేందర్ లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఉద్యోగులు ప్రతి ఒక్కరు టీఎన్జీవోస్ పిలుపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సంఘ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. సర్వే ల్యాండ్ రికార్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

జిల్లా నూతన కార్యవర్గం

తెలంగాణ సర్వే ల్యాండ్ రికార్డ్స్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్వే ల్యాండ్ రికార్డ్స్ స్పెషల్ యూనిట్ జిల్లా అధ్యక్షులుగా ఆశయ్య,కార్యదర్శిగా జి.భాస్కర్, కోశాధికారిగా. నవీన్,అసోసియేట్ ఉపాధ్యక్షులుగా.అంజనేయులు,సహాయక అధ్యక్షులు.వెంకటలక్ష్మి, చరణ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ.ఆనంద్ కుమార్, జాయింట్ కార్యదర్శిగా.సత్య నారాయణ,జి.వికాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా వసంత, వీణ రాణి, ప్రచార కార్యదర్శిగా. మన్యం కొండ,కార్యవర్గ సభ్యులుగా.స్వాతి, బి.శివయ్య,ఎండి.సలీం పాషాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

అన్ స్టాపబుల్ విత్ నందమూరి బాలకృష్ణకార్యక్రమం

టీ మీడియా ,డిసెంబర్ 28, ఆత్మకూరు :

అన్ స్టాపబుల్ విత్ నందమూరి బాలకృష్ణ అనే టీవీ కార్యక్రమం బాలకృష్ణ యాంకర్ గా దగ్గుపాటి వెంకటేష్ తో ఇంటర్వ్యూ కార్యక్రమం లో పాల్గొన్న ఆత్మకూర్ నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎస్.టి.డి సీను, జూరాల తిరుపతయ్య గౌడ్, కొత్తపల్లి మాసన్న మరియు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి 20 మంది అభిమానులు పాల్గొన్నారు.

వృద్ధ దంపతుల పట్ల ప్రభుత్వాసుపత్రి సిబ్బంది కర్కశం

టి మీడియా, డిసెంబర్ 28 , జగిత్యాల :

వృద్ధ జంట పట్ల కాస్త కూడా కనికరం లేకుండా జగిత్యాల ఆసుపత్రి సిబ్బంది అమానుషంగా ప్రవర్తించిన వైనం అక్కడి స్థానికులందరినీ కలచివేసింది. ఏం జరిగిందంటే జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన రాజనర్సు అనే వృద్ధుడు అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో చికిత్స చేయించుకోవడానికి వారం రోజుల క్రితం భార్య మల్లవ్వ జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో తన భర్తను చేర్పించింది. అప్పటికే విరిగిన చేతికి బ్యాండేజ్‌తో ఉన్న మల్లవ్వ భర్తకు అటెండెంట్‌గా ఉంది. బీపీ కారణంగా అస్వస్థతకు గురైన మల్లవ్వ తన భర్త రాజ నర్సుకు కేటాయించిన బెడ్ పై పడుకుంటుంది. ఆ ముసలి దంపతులు ఆ మంచంపై ఉండటం చూసిన ఆసుపత్రి సిబ్బంది అనారోగ్యంతో ఆ వృద్ధురాలు పడుకుందని కనికరించకపోగా, కర్కశంగా ప్రవర్తించారు. పేషెంటుకు మాత్రమే కేటాయించిన మంచంపై పడుకున్నావేంటి ? అంటూ నిప్పులు చెరిగారు. అప్పటికే చేయి విరిగి బీపీతో అనారోగ్యంతో బాధపడుతూ తన భర్త వద్ద ఉంటున్న వృద్ధురాలు మల్లవ్వను గురువారం వీల్ చైర్ లో తీసుకువచ్చి ఆసుపత్రి బయట డ్రైనేజీ పక్కన రోడ్డు పై వదిలి వెళ్లిపోయారు ఆసుపత్రి సిబ్బంది..! కనీసం కదలలేని స్థితిలో డ్రైనేజీ పక్కనే పడి మల్లవ్వ పడి ఉంది. తన భార్యను ఈ ఆసుపత్రి సిబ్బంది ఎక్కడికి పంపారోనని భర్త రాజనర్సు తన భార్య కోసం ఆసుపత్రి అంతా గాలించాడు. బయటకు వచ్చి చూడగా.. రోడ్డుపై డ్రైనేజీ పక్కన మల్లవ్వ కనిపించింది. దీంతో రాజనర్సు తన దగ్గరకు వచ్చి అక్కడే కూర్చున్నాడు. భర్త కోసం ఆసుపత్రికి వచ్చిన భార్య పట్ల జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది కఠిన వైఖరిపై స్థానికులు ఆగ్రహం చేశారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు స్పందించి వృద్ధులిద్దరిని తిరిగి ఆసుపత్రిలో చేర్పించారు. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసినప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది వైఖరి ఏమాత్రం మారలేదని స్థానికులు మండిపడుతున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి, కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

రెవిన్యూ డివిజన్ కోసం కలెక్టర్‌కి ఎమ్మెల్యే వినతి

టీ మీడియా, డిసెంబర్ 28 , ఆత్మకూరు:

రెవెన్యూ డివిజన్ అంశం, పై. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.కి స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తో కలసి వినతి పత్రాన్ని అందజేసిన ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు. పదేళ్ళ డివిజన్ ఉద్యమంలో తమతో కలసి వెన్నంటు నిలచి అడుగులో అడుగేసుకుంటూ నేనున్నానంటూ ప్రతీ గుండెను తట్టి లేపి రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులతో మక్తల్ నుండి వనపర్తి దాకా తమ స్వంత కారులో ప్రయాణించి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ని తన ఛాంబర్ లో కలసి ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అంశం, పై తమరు వెంటనే స్పందించాలంటూ జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి నీ కోరిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు కలసి జిల్లా కలెక్టర్ ను కలిసేందుకు తమతో కలసి రావాలనీ కోరగా.తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ ను కలిసేందుకు తమతో పాటు వచ్చేందుకు ఆయన ఒప్పుకున్నారు. మక్తల్ పట్టణం నుండి కార్లతో వనపర్తి జిల్లాకు భారీగా రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు తరలి వెళ్ళారు.జిల్లా కలెక్టరేట్ కి చేరుకున్న ఎమ్మెల్యే రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులతో కలసి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేసారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు బంగారు భాస్కర్, కుర్నిరవికాంత్, అడ్వకేట్ శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి శెట్టి గడ్డం శ్రీనివాసులు ఖాజా పాషా, ఆనంద్,మొగిలి గంగాధర్ గౌడ్,నరసింహ, రజనీకాంత్, జుబేర్,అక్షర స్కూల్ నిర్వాహకులు దామోదర్, మహేష్, నాగేష్, మరియు మాల రఘు, మ్యాధరి శివ, జావీద్, రహేమతుల్లా, తులసి రాజ్, నల్గొండ శ్రీను, పరమేష్, మెకానిక్ గంగా, చికెన్ వెంకటన్న,వారితో పాటుగా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తోటి ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

టీ మీడియా, డిసెంబర్ 28, రామకృష్ణాపూర్:

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో ఈదునూరి రాజబాబు మృతి చెందడం జరిగింది.అతని కుటుంబానికి ఆటో యూనియన్ తరపున శనివారం ఆర్థిక చేయూతగ తోటి డ్రైవర్ ఈదునూరి రాజబాబు కుటుంబ సభ్యులకు ఆటో యూనియన్ తరపున గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య ఆధ్వర్యంలో పదివేల రూపాయలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు ఎనగంటి సంపత్,పాక అంజయ్య యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

అంగన్వాడీలో పలకలు పెన్నులు చాక్లెట్లు పంపిణీ

టీ మీడియా, డిసెంబర్ 28 ,ఆత్మకూర్:

ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నంచర్ల గ్రామానికి చెందిన అజ్జ పాగా మాసన్న అజ్జ పాగా సరిత (సింగిల్ విండో డైరెక్టర్) దంపతుల మొదటి కుమారుడు మృతి చెందిన వివేక్ (నాని) జ్ఞాపకార్థం జయంతి వేడుకలు గ్రామంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు పలకలు పెన్నులు చాక్ పీసులు చాక్లెట్లు పంపిణీ చేశారు. తమ ఆశయ సాధన కోసం కృషి చేస్తామన్నారు. విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని దంపతులు మాసన్న సరిత అన్నారు.

నల్గొండకు భారీగా తరలిన ఉపాధ్యాయులు

టీ మీడియా, డిసెంబర్ 28, వనపర్తి బ్యూరో :

ఈనెల 28, 29 ,30 తేదీలలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆరవ మహాసభ సందర్భంగా నల్గొండకు వనపర్తి నుంచి భారీ ఎత్తున ఉపాధ్యాయులు తరలివెళ్లారు . 8 తుపానులు, రెండు కార్ల వాహనాలలో వెళ్లారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎండి హమీద్ ప్రారంభించారు. ప్రభుత్వవిద్యారంగాన్ని పరిరక్షించాలని, నూతన విద్యా విధానంలో వస్తున మార్పులపై చర్చించుకున్నట్లు వారు తెలిపారు.ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షప్రధానకార్యదర్శులు ఎస్.రవిప్రసాద్ గౌడ్ ,డి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు బి. వెంకటేష్ ,కే.జ్యోతి, అశ్విని, శ్రీనివాస్ గౌడు, తిమ్మప్ప, చిరంజీవి, చంద్రయ్య, మురళి, అయోధ్య రాముడు, డి.రాముడు, నరసింహ, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు

గతంలో నిర్మించిన ఇళ్ల జోలికి హైడ్రా వెళ్లదు

- ఆ భవనాలను మాత్రం వదలం'
- కూల్చివేతల వల్ల ప్రజల్లో అవగాహన
- మీడియా సమావేశంలో కమిషనర్

టి మీడియా, డిసెంబర్ 28 , హైదరాబాద్ బ్యూరో :

అనధికారిక నిర్మాణాల విషయంలో సానుభూతి చూపించాల్సిన అవసరం లేదన్న సుప్రీంకోర్టు తీర్పునకు లోబడే హైదరాబాద్ లో హైడ్రా పనిచేస్తుందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్న భూకబ్జాదారులకు కూడా హైడ్రా అంటే ఏంటో త్వరలోనే అర్థమవుతుందన్నారు. హైడ్రా ఏర్పడిన 6 నెలల్లోనే 200 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడినట్లు రంగనాథ్ వెల్లడించారు. హైదరాబాద్ మహానగరంలో ప్రభుత్వ స్థలాలు, చెరువుల పరిరక్షణ, విపత్తు నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా వచ్చే ఏడాది మరింత దూకుడుగా వ్యవహరించబోతుందని ఆ ఏజెన్సీ కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. హైడ్రా ఏర్పడి 6 నెలలు పూర్తైన సందర్భంగా 2024లో చేసిన పనులను ఆయన వెల్లడించారు. హైడ్రా లక్ష్యం నెరవేరిందన్నారు. భూముల కబ్జాలను అడ్డుకోవడంతోపాటు లేక్ వ్యూ పేరుతో ఇళ్లను నిర్మించుకునే వారికి ఎఫ్?టీఎల్, బఫర్ జోన్?ల విషయంపై అవగాహన పెరిగిందన్నారు. అలాగే స్థిరాస్తి రంగం కూడా క్రమపద్ధతిలో వెళ్లేందుకు హైడ్రా దోహదపడుతుందన్నారు. గడిచిన 6 నెలల్లో నగరంలో 27 ప్రాంతాల్లో 314 అనధికారిక నిర్మాణాలను కూల్చివేసి 200 ఎకరాల ప్రభుత్వ భూములను రక్షించినట్లు రంగనాథ్ వివరించారు. అంతకు ముందు నిర్మించిన వాటి జోలికి వెళ్లం : అందులో 12 చెరువులు, 8 పార్కులను అన్యక్రాంతం కాకుండా కాపాడినట్లు హైడ్రా కమిషనర్? పేర్కొన్నారు. వచ్చే ఏడాది హైడ్రా పక్కాగా రూట్ మ్యాప్ సిద్ధం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. 1095 చెరువుల్లో శాటిలైట్ ఇమేజ్, ఏరియల్ డ్రోన్స్?తో తీసిన ఫొటోల ఆధారంగా ఎఫ్?టీఎల్ మార్కింగ్ చేస్తున్నట్లు వెల్లడించారు. 2024 జులై 19 తర్వాత కట్టే అనధికారిక, అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని పునరుద్ఘాటించారు. అంతకుముందు నిర్మించిన వాటి జోలికి వెళ్లమని హైడ్రా కమిషనర్? మరోసారి స్పష్టం చేశారు. హైడ్రా సామాన్యులను ఇబ్బందిపెట్టే వ్యవస్థ కాదని రంగనాథ్? అన్నారు. ఉన్నత న్యాయస్థానాలు కూడా అనధికారిక నిర్మాణాల పట్ల కఠినంగానే వ్యవహరించాలని ఆదేశిస్తున్నాయన్నారు. ఆ దిశగానే హైడ్రా పనిచేస్తుందని వివరించారు. హైడ్రాపై కొందరు భూకబ్జాదారులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, చెరువుల భూములను కబ్జా చేసి వ్యవస్థను మ్యానేజ్ చేయాలనుకునే వారిని హైడ్రా ఖచ్చితంగా అడ్డుకుంటుందని హెచ్చరించారు. చెరువుల సమీపంలో భూములు కొనుగోలు చేసే వారు, ఇళ్లను నిర్మించుకునేవారు ఒకటికి రెండు సార్లు తనిఖీలు చేసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీలలో అనధికార నిర్మాణాలపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రభుత్వ భూములకు జియో ఫెన్సింగ్ చేసేందుకు చర్యలు చేపట్టాము. హైడ్రా మీద దుష్ప్రచారం జరుగుతోంది. హైడ్రా అంటే.. కేవలం కూల్చేందుకే.. అన్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు కాపాడటమే హైడ్రా ప్రధాన కర్తవ్యం. హైడ్రాకు డాష్లర్ రాడార్‌ను సమకూర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం. డాష్లర్ రాడార్ ఉంటే కచ్చితమైన వాతావరణ అంచనాలు సేకరిస్తాం." - రంగనాథ్?, హైడ్రా కమిషనర్? హైడ్రా పనితీరు అర్థం చేసుకోవాలి : హైడ్రాకు ఇప్పటి వరకు 5800 ఫిర్యాదులు అందాయని, ఫిర్యాదుల సంఖ్యను బట్టి హైడ్రా పనితీరును అర్థం చేసుకోవాలని కోరారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు హైడ్రా ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గ్రేటర్ తోపాటు అనధికారిక నిర్మాణాలకు సంబంధించి సమీపంలోని 27 పురపాలక సంఘాల నుంచి కూడా ఫిర్యాదులు అందుతున్నాయని, ఇటీవల జీహెచ్ఎంసీ చట్టం ప్రకారం సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాటిని పరిష్కరిస్తామని రంగనాథ్ తెలిపారు. హైడ్రా కోసం త్వరలో డాష్లర్? వెదర్? రాడర్? : 12 చెరువుల పునరుద్ధరణకు సంబంధించి డీపీఆర్?లు తయారు చేసి ప్రభుత్వానికి పంపించామని, త్వరలోనే వాటికి అనుమతి వస్తుందన్నారు. అలాగే విపత్తుల నిర్వహణకు సంబంధించి హైడ్రా వద్ద 30 బృందాలు ఉన్నాయని, త్వరలోనే 72 డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులోకి వస్తాయన్నారు. నాగోల్ ఉన్న డీఆర్ఎఫ్ కేంద్రాన్ని కూడా బలోపేతం చేస్తున్నట్లు రంగనాథ్ వివరించారు. నగరంలోని వాతావరణ పరిస్థితులు ఎప్పటికప్పుడు అంచనా వేయడానికి కొత్తగా హైడ్రా కోసం డాష్లర్ వేదర్ రాడర్ రాబోతుందన్నారు. ప్రజలను విపత్తుల నుంచి అప్రమత్తం చేసేందుకు ఒక ఎఫ్?ఎం ఛానల్ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు రంగనాథ్ వివరించారు.

కేటీఆర్‌కు ఈడీ నోటీసులు

- ఫార్ములా ఈ-రేసు కేసు విచారణ

టి మీడియా, డిసెంబర్ 28 , హైదరాబాద్ బ్యూరో :

ఫార్ములా ఈ-రేసు కేసు విచారణలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్, ఏసీబీ దూకుడు పెంచింది. తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావుకు ఈడీ నోటీసులు జారీ చేసింది. జనవరి 7న విచారణకు హాజరు కావాలని పేర్కొంది. కేటీఆర్‌తోపాటు అప్పటి మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సీనియర్ ఐఏఎస్ అరవింద్ కుమార్‌కు, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డికి కూడా ఈడీ నోటీసులు ఇచ్చింది. అరవింద్ కుమార్ జనవరి 2న, బీఎల్ఎన్ రెడ్డి జనవరి 3న విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా మనీలాండరింగ్ కేసు కింద ఈడీ విచారణ జరుపుతోంది. మరోవైపు ఫార్ములా ఈ రేసుపై విచారణలో ఏసీబీ దూకుడు ప్రదర్శిస్తోంది. ఫార్ములా - ఈపై విచారణ రాజకీయ కక్షసాధింపు అనడం అర్థరహితమంటోంది కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. ప్రభుత్వ ఖజానా దుర్వినియోగం అయిందని ఇందులో వివరించింది. ఏకపక్ష నిర్ణయం తీసుకొని చెల్లింపులు జరిగాయని కోర్టు దృష్టికి తెచ్చింది ఏసీబీ. ప్రభుత్వ అనుమతి లేకుండానే విదేశీ కంపెనీకి 54 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని ఆరోపణలతో కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే..! రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుంగా ఏకపక్ష నిర్ణయం తీసుకుని చెల్లింపులు జరిగాయని కేసులో పేర్కొన్నారు. దీని వల్ల అదనంగా 8 కోట్ల రూపాయల భారం పడిందని కోర్టుకు తెలిపింది ఏసీబీ. రెండో సెషన్‌కి సంబంధించి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా.. ఎన్నికల కమిషన్ అనుమతి లేకుండానే అగ్రిమెంట్ చేసుకున్నారని ఏసీబీ ఆరోపించింది. మొదటి అగ్రిమెంట్‌లో ప్రభుత్వం కేవలం ట్రాక్ నిర్మాణంతో పాటు ఏర్పాట్లు చేసేలా ఉంది. ఇక రెండో సెషన్ అగ్రిమెంట్‌లో ఏర్పాట్లతో పాటు స్పాన్సర్ అమౌంట్ కూడా చెల్లించే విధంగా ఒప్పందం కుదిరింది. ఇది జరిగి ఉంటే ప్రభుత్వంపై మరో 600 కోట్ల రూపాయల భారం పడి ఉండేదని %బూజదీ% వేసిన కౌంటర్ పిటిషన్‌లో వివరించింది. ఇక అంతకుముందు ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిగింది. అయితే కౌంటర్ దాఖలుకు ప్రభుత్వం సమయం కోరింది. దీంతో తదుపరి విచారణను వాయిదావేసింది హైకోర్టు. అప్పటి వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దని ఆదేశాలు జారీచేసింది. ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో ఏ1గా ఉన్నారు కేటీఆర్.

దొంగ-పోలీస్..

(మొదటిపేజీ తరువాయి..)

దాడులు 17 శాతం పెరిగాయి. సో, మహిళలు, ఆడపిల్లల విషయంలో కుటుంబం తరపు నుంచి కూడా కొన్ని జాగ్రత్తలు అవసరం. ఇక వరకట్న హత్యలు 13 శాతం, హత్యలు 11 శాతం, కిడ్నాప్‌లు 10 శాతం, భౌతిక దాడులకు సంబంధించి 9 శాతం కేసులు ఎక్కువగా నమోదయ్యాయి. ఇక సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్. గతేడాదితో పోలిస్తే క్రైం రేట్ ఏకంగా 64 శాతం పెరిగింది. మొత్తం మూడు పోలీస్ కమిషనరేట్లలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోనే ఎక్కువ నేరాలు జరిగాయి. అయితే.. వీటిలో ఆస్తి గొడవలు, ఆర్థిక నేరాలు, సాధారణ దాడులే ఎక్కువ. ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు చాలా ఎక్కువగా జరిగాయి. వరకట్న వేధింపుల కేసులు కూడా గతేడాదికంటే ఎక్కువగా నమోదయ్యాయి. తెలంగాణలో ఇలాంటి పరిస్థితి ఉంటే.. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం నేరాలు తగ్గాయి. గతేడాదితో పోల్చితే.. ఓవరాల్ క్రైం రేట్ 5.2 శాతం తగ్గింది. కాని, మహిళలపై జరుగుతున్న దారుణాలు మాత్రం పెరిగాయి. ఏపీలో మహిళల హత్యలు ఏకంగా 20 శాతం పెరిగాయి. సో, రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా.. మహిళలు, ఆడపిల్లలే అత్యంత జాగ్రత్తగా ఉండడం అవసరం అని చెబుతున్నాయి ఈ రిపోర్ట్స్. తెలుగు రాష్ట్రాల డీజీపీలైనా, కమిషనరేట్ల పరిధిలోని సీపీలు అయినా.. ఒకే ఒక్క విషయంపై 'డేంజరస్' సిగ్నల్స్ పంపుతున్నారు. ఎంత కంట్రోల్ చేస్తున్నా.. పేట్రేగిపోతున్న ఓ క్రైమ్ గురించి పదేపదే హెచ్చరిస్తున్నారు. అదే సైబర్ క్రైమ్. తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న సైబర్ మోసాలు, అవి జరుగుతున్న తీరుపై డిటైల్డ్‌గా చూడండి..'గోల్డెన్ అవర్' గురించి తెలుసా. ప్రమాదం జరిగిన గంటలో ఆస్పత్రికి తీసుకెళ్తే ప్రాణాలు నిలబడే ఛాన్సెస్ ఎక్కువగా ఉంటాయి. అలాగే.. నేరాల్లోనూ 'గోల్డెన్ అవర్' వచ్చేసింది. మరీ ముఖ్యంగా సైబర్ నేరాల్లో. ఈ సైబర్ నేరాల స్థాయి గురించి, తీవ్రత గురించి ఎంత చెప్పినా తక్కువే. సపోజ్.. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధినే తీసుకుందాం. ఇక్కడ ఈ ఏడాది నమోదైన సైబర్ నేరాల సంఖ్య.. 4వేల 42. ప్రజల నుంచి అన్యాయంగా కాజేసిన సొమ్ము 296 కోట్ల రూపాయలు. అమాయకుల నుంచి 296 కోట్లు కాజేస్తే.. అందులోంచి రికవరీ చేసింది జస్ట్ 42 కోట్లు మాత్రమే. అంటే.. రోజుకు 11 మందిని నిలువునా మోసం చేసి, డబ్బు కాజేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో.. హైదరాబాద్‌లో.. అందులోనూ ఒక్క కమిషనరేట్ పరిధిలోనే రోజుకు 11 మంది మోసపోతుంటే.. ఇక హైదరాబాద్‌లో, తెలుగు రాష్ట్రాల్లో సైబర్ నేరాల తీవ్రత ఎంత ఉంటుందో ఊహించుకోండి. అందుకే.. డీజీపీల నుంచి సీపీల వరకు ప్రతి ఒక్కరూ డేంజర్ సిగ్నల్ పంపుతున్నది ఈ సైబర్ నేరాల గురించే. ఇక సైబరాబాద్ కమిషనరేట్ అయితే.. సైబర్ నేరాల్లో టాప్‌లో ఉంది. ఏకంగా 11వేల 914 మంది మోసపోయారు. ఈ ఏడాది నవంబర్ వరకు 793 కోట్ల రూపాయలు దోచేశారు. చాలా కేసుల్లో కేటుగాళ్లను పట్టుకున్నారు కూడా. కాని, 793 కోట్లు దోచేస్తే ఎంత రికవరీ అయిందో తెలుసా. 70 కోట్ల 46 లక్షల 11వేల 458 రూపాయలు. ఇక.. రాచకొండ కమిషనరేట్ పరిధిలో సైబర్ నేరాలు.. గతేడాదితో పోలిస్తే 57 శాతం పెరిగాయి. ఈ ఏడాదిలో 4వేల 458 కేసులు రిజిస్టర్ అయ్యాయి. నేరస్తుల ఖాతాల్లోని 23 కోట్లు మాత్రమే ఫ్రీజ్ చేయగలిగారు. మరో 22 కోట్ల రూపాయలు రిఫండ్ చేశారు. అందుకే, 'గోల్డెన్ అవర్' గురించి ప్రత్యేకంగా చెబుతున్నది. సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయామని తెలిసిన వెంటనే కంప్లైంట్ చేయడం మరిచిపోకూడదు. అలాగని డబ్బు పోగొట్టుకున్న గంటలోనే కంప్లైంట్ చేస్తే.. పోయిన సొమ్ము తిరిగొస్తుందన్న గ్యారెంటీ ఏం లేదు. వస్తే అదృష్టం.. అంతే. ఇక ఆంధ్రప్రదేశ్‌లో సైబర్ నేరాలు 34 శాతం పెరిగాయి. 916 మంది నుంచి ఒకవేయి 229 కోట్ల రూపాయలు కాజేశారు సైబర్ కేటుగాళ్లు. మరి ఎంత రికవరీ అయింది అని అడగకండి.. ప్లీజ్. చెప్పుకోవడం కూడా అనవసరం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ ఆరు నెలల్లోనే ఫోన్ ద్వారా ఏకంగా 25వేల ఫిర్యాదులు అందాయి. అంటే.. రోజుకు 133 మంది తాము మోసపోయాం, డబ్బులు పోగొట్టుకున్నాం అంటూ కంప్లైంట్స్ చేశారు. ఇది కేవలం ఆరు నెలల డేటా మాత్రమే. దోపిడీలు, దొంగతనాలతో 80 కోట్లు పోగొట్టుకుంటే.. సైబర్ నేరాల్లో అంతకంటే ఎక్కువ పోగొట్టుకున్నారు. ఇది వరకు జేబులు కత్తిరించేవాళ్లు, బెదిరించి దారిదోపిడీలు చేసే వాళ్లు ఎక్కువగా ఉండేవాళ్లు. ఇప్పుడందరూ ఫోన్‌పేలకు అలవాటు పడడం, పోలీసుల రెక్కీ కూడా పెరగడంతో.. ఇంట్లో ఉంటున్న వారిని ఇంట్లోనే దోచేస్తున్నారు. జస్ట్ లింక్ పంపించడమో, ఓటీపీ చెప్పమనడమో, కేసులు నమోదయ్యాయని బెదిరించడమో.. ఇలాంటి పనులతో జస్ట్ ఫోన్ ద్వారానే వేల కోట్లు దోచేస్తున్నారు. ఈమధ్య డిజిటల్ అరెస్టులు విపరీతంగా పెరిగాయి. మీపై కేసు నమోదైంది.. అరెస్ట్ చేయకుండా ఉండాలంటే మేం చెప్పింది చేయాలంటూ దోచేస్తున్నారు. లేదా.. 'మీ అమ్మాయి లేదా అబ్బాయిని, లేదా ఫ్యామిలీలో ఒకరిని కిడ్నాప్ చేశామంటూ కాల్ చేసి, వాళ్లు చెప్పిన పని చేసేలా చేసి.. డబ్బు కాజేస్తున్నారు. ఆ లెక్కన.. సైబర్ నేరగాళ్లు ఒక్క తెలంగాణలో ఎంత దోచేశారో తెలుసా. అటుఇటుగా 2వేల కోట్ల రూపాయలు. చిన్నపాటి ప్రాజెక్టే కట్టేయొచ్చు ఆ డబ్బుతో. సైబర్ నేరాలపై ఎంత అవగాహన పెంచుతున్నారో.. అంతకంటే ఎక్కువ తెలివిమీరుతున్నారు మోసగాళ్లు. ఒకసారి ఈ నెంబర్స్ వినండి. సైబర్ నేరగాళ్లు తెలంగాణలో గతేడాది 778 కోట్లు లూటీ చేస్తే.. ఈ ఏడాది 1867 కోట్లు దోచేశారు. అంటే.. ఒకవేయి 88 కోట్లు లాస్ట్ ఇయర్ కంటే ఎక్కువ కాజేశారు. ఎలా మోసం చేస్తారు వీళ్లంతా అంటే.. ఆ పద్ధతులన్నీ చెప్పడానికి ఒక్క ఎపిసోడ్ సరిపోదు. పోలీసులు చెప్పిన దాని ప్రకారం.. ఇప్పటి వరకు తేలిన లెక్క ప్రకారం.. 34 పద్ధతుల్లో అమాయకులను బోల్తా కొట్టించారు. రాబోయే రోజుల్లో సరికొత్త పద్ధతుల్లో మోసం చేస్తారు. కాకపోతే.. బిజినెస్ ఇన్వెస్టిమెంట్, స్టాక్స్, పార్ట్‌టైమ్ జాబ్స్, డిజిటల్ అరెస్ట్, ఫేక్ కస్టమర్ సర్వీసెస్, డెబిట్-క్రెడిట్ కార్డ్స్.. వీటి రూపంలో ఎక్కువగా మోసాలు జరుగుతున్నట్టు తేల్చారు. మరో విషయం.. చదువురాని వాళ్లనే మోసం చేస్తారని పొరబడుతుంటారు చాలామంది. బాగా చదువుకున్న వాళ్లు, మంచి జీతం-మంచి ఉద్యోగం చేస్తున్నవాళ్లను కూడా టార్గెట్ చేస్తున్నారు. అసలు వాళ్లూవీళ్లు అని లేదు. ప్రైవేట్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు.. ఇలా ప్రతి ఒక్కరినీ మోసం చేస్తున్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్.. ఈ ఏడాది జరిగిన సైబర్ నేరాల వివరాలు బయటపెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షా 14వేల 174 ఫిర్యాదులు అందినట్టు షాకింగ్ డిటైల్స్ చెప్పారు. సైబరాబాద్ రీజియన్‌లో 25వేల 112 కంప్లైంట్లు, హైదరాబాద్ రీజియన్‌లో 20వేల 229, రాచకొండ పరిధిలో 14వేల 815, వరంగల్ పరిధిలో 3వేల 531, సంగారెడ్డిలో 3వేల 132 కేసులు నమోదైనట్టు చెప్పారు. ఏడాదికి లక్షకు పైగా కంప్లైంట్లు వస్తున్నాయంటే.. ఎంత మంది, ఎన్ని ముఠాలు మీ ఖాతాలోని డబ్బుల కోసం కాచుకుని కూర్చున్నారో అర్థం చేసుకోండి. వాట్సాప్ డీపీల్లో మీకు తెలిసిన వారి ఫొటో పెట్టేసి.. అర్జెంట్‌గా డబ్బులు కావాలని వాట్సాప్ చేస్తారు. నట్టేట ముంచడానికి సిద్ధమవుతున్నారనే వార్నింగ్స్ వస్తున్నాయి. అంతటితో ఆగడం లేదు వీళ్లు. ఏకంగా పర్సనల్ లైఫ్‌లోకి కూడా ఎంటర్ అవడానికి రెడీ అవుతున్నారు. మీ డిజిటల్ రికార్డులు.. అంటే వేలిముద్రలు, కనుపాపలు ఎక్కడో అక్కడ రికార్డ్ అయి ఉంటాయి. వాటి సాయంతో దోచేయబోతున్నారు. లేదా ఆధార్- పాన్- బ్యాంక్ అకౌంట్ కాపీలను ఎవరో ఒకరికి షేర్ చేసి ఉంటారు కదా. వాటిని కలెక్ట్ చేయబోతున్నారు. లేదా మీ ఫోన్‌లోకే చొరబడి సేకరిస్తారు. వాటి ద్వారా మీ అకౌంట్లు మొత్తం ఖాళీ చేస్తారు. ఈసారి సామాన్యులనే కాదు.. ఏకంగా కంపెనీలను బోల్తా కొట్టించడానికి రెడీ అవుతున్నారట. మెయిన్‌గా హెల్త్‌కేర్, ఫైనాన్స్, ఆతిథ్య రంగాలకు సంబంధించిన కంపెనీలను దోచేందుకు ప్లాన్ చేస్తున్నారని డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, సెక్‌రైట్ అనే సంస్థలు ఓ నివేదిక విడుదల చేశాయి. సో.. రాబోయే కాలం అంతా సైబర్ నేరగాళ్లదే. ఆదాయం 14, రాజపూజ్యం 14 అన్నట్టుగా వాళ్ల ఆటలు సాగబోతున్నాయి. సో, బీ అలర్ట్. ఈ ఒక్క ముక్క చెప్పడం మినహా.. ఇచ్చే సలహా కూడా ఏం లేదు.

అనిల్ అంబానీ లగ్జరీ ఇల్లు

- దాని విలువ దాదాపు 15 వేల కోట్లు
- మూడు హెలిప్యాడ్‌లు ,అనేక అంతస్తులకు పార్కింగ్ స్థలం

టి మీడియా, డిసెంబర్ 28 , ముంబై:

అనిల్ అంబానీ విలాసవంతమైన జీవితాన్ని గడుపుతారు. విలాసవంతమైన జీవితం కారణంగానే అతడు వ్యాపారంలో ముందుకు సాగడం లేదని, తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారని చెబుతుంటారు. కానీ ఇప్పుడు కాలం మారింది. అనిల్ అంబానీకి చెందిన చాలా కంపెనీలు అప్పుల నుండి విముక్తి పొందాయి. ఎన్నో కొత్త ప్రాజెక్టులు వస్తున్నాయి. అటువంటి పరిస్థితిలో అతని వ్యాపారం మళ్లీ ట్రాక్‌లోకి వచ్చినట్లు కనిపిస్తోంది. లగ్జరీ లైఫ్ విషయంలో అన్నయ్య ముఖేష్ అంబానీ కూడా తక్కువేం కాదు. ముఖేశ్ అంబానీకి ఖరీదైన ఇల్లు నుండి ప్రైవేట్ జెట్ వరకు అన్నీ ఉన్నాయి. కానీ ఈ విషయంలో చిన్న అంబానీ కూడా వెనుకంజ వేయలేదు.

ఎవరి ఇల్లు ఖరీదైనది?

రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్, దేశంలో, ఆసియాలో అత్యంత ధనవంతుడు ముఖేష్ అంబానీ ఇంటి పేరు యాంటిలియా. ముంబైలో నిర్మించిన ఈ 27 అంతస్తుల ఇంటి ఖర్చు దాదాపు 15 వేల కోట్లు. ఇది ప్రపంచంలోని అత్యంత ఖరీదైన ప్రైవేట్ నివాసాలలో ఒకటి. ఇది ఆధునిక లగ్జరీ, ఆర్కిటెక్చర్‌కు సాటిలేని ఉదాహరణ. యాంటిలియా 37,000 చదరపు మీటర్లలో విస్తరించి ఉంది. అందులో నివసించడానికి అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో మూడు హెలిప్యాడ్‌లు ఉన్నాయి. ఇక్కడ అనేక అంతస్తులకు పార్కింగ్ స్థలం ఉంది.

ఇంటి విషయానికొస్తే..

ఇక అనిల్ అంబానీ ఇల్లు కూడా లగ్జరీలో యాంటిలియా కంటే తక్కువేం కాదు. అనిల్ అంబానీ ఇంటి పేరు నివాసం. ఇది ముంబైలోని అత్యంత విలాసవంతమైన ప్రాంతాలలో ఒకటైన పాలి హిల్‌లో నిర్మించారు. 17 అంతస్తుల వరకు ఉన్న ఈ ఇల్లు 16,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. ఇది ముఖేష్ అంబానీ ఇంటి కంటే చాలా చిన్నది. దీని ధర దాదాపు 5 వేల కోట్లు. అయితే ఇందులో అనేక విలాసవంతమైన సౌకర్యాలు కూడా ఉన్నాయి. అనిల్ అంబానీ ఇంట్లో హెలిప్యాడ్ ఉంది. దానిపై చాలా హెలికాప్టర్లు పార్క్ చేయవచ్చు. ఇది కాకుండా ఇది బహిరంగ స్విమ్మింగ్ పూల్, అనేక జిమ్‌లు, గ్యారేజీలు ఉన్నాయి. కలిగి ఉంది. అనిల్ అంబానీ పిల్లలకు కోసం అంతస్తులను ప్రత్యేకంగా నిర్మించారు.

ప్రైవేట్ జెట్‌లు, ఖరీదైన కార్ల సముదాయం:

ప్రైవేట్ జెట్ విమానాలు, లగ్జరీ కార్ల విషయంలో కూడా ఇద్దరు అన్నదమ్ముల మధ్య పోటీ నెలకొంది. ముఖేష్ అంబానీ వద్ద దాదాపు రూ. 1000 కోట్ల విలువైన అల్ట్రా లగ్జరీ విమానం బోయింగ్ 737 మ్యాక్స్ 9 ఉండగా, అనిల్ అంబానీ వద్ద రూ. 300 కోట్ల కంటే ఎక్కువ విలువైన బొంబార్డియర్ గ్లోబల్ ఎక్స్‌ప్రెస్ ఎక్స్ఆర్ఎస్ లగ్జరీ ప్రైవేట్ జెట్ కూడా ఉంది. ఈ జెట్‌లో మూడు క్యాబిన్ జోన్‌లు ఉన్నాయి. ఇవి చాలా సౌకర్యవంతంగా ఉంటాయి. ఇది కాకుండా, ముఖేష్ అంబానీ, అనిల్ అంబానీల వద్ద కూడా లగ్జరీ కార్ల సముదాయం ఉంది. మీడియా నివేదికల ప్రకారం, ముఖేష్ అంబానీకి రోల్స్ రాయిస్ కల్లినన్, రోల్స్ రాయిస్ ఫాంటమ్, మెర్సిడెస్ మేబ్యాక్ బెంజ్, %దీవీఐ 760 ౫×% సెక్యూరిటీ (ఆర్మర్డ్) మొదలైనవి ఉన్నాయి. ఖరీదైన కార్ల సేకరణలో అనిల్ అంబానీ కూడా వెనుకంజ వేయలేదు. అనిల్ అంబానీ కార్ల సేకరణలో రోల్స్ రాయిస్ ఫాంటమ్, లెక్సస్ ఎక్స్‌యూవీ, ఆడి క్యూ7, మెర్సిడెస్ జిఎల్‌కె350 మొదలైనవి ఉన్నాయి.

నికర విలువ ...

మొత్తం నికర విలువ పరంగా ఇద్దరు సోదరుల మధ్య భారీ వ్యత్యాసం ఉంది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం.. ముఖేష్ అంబానీ నికర విలువ 91.3 బిలియన్ డాలర్లు (దాదాపు రూ. 7.80 లక్షల కోట్లు). ఇంత సంపదతో ప్రపంచంలోనే అత్యంత సంపన్నుల జాబితాలో 17వ స్థానంలో నిలిచారు.

మొత్తం నికర విలువలో అనిల్ అంబానీ ఇప్పటికీ తన అన్నయ్య కంటే చాలా వెనుకబడి ఉన్నారు. మీడియా నివేదికల ప్రకారం, అనిల్ అంబానీ, అతని భార్య టీనా అంబానీల నికర విలువ రూ. 2500 కోట్ల కంటే ఎక్కువ. అయితే, 2008 సంవత్సరంలో, అనిల్ అంబానీ నికర విలువ 42 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువగా ఉంది. అతను ప్రపంచంలోని అగ్రశ్రేణి సంపన్నులలో ఒకడు

సిఫార్సు లేఖలు స్వీకరించబడవు

- డయల్ యువర్ ఈవోలో శ్యామలరావు
- పలు సూచనలు, ఫిర్యాదులు చేసిన భక్తులు

టీ మీడియా, డిసెంబర్ 28, తిరుమల :

శ్రీవారి బ్రేక్ దర్శనాలకు తెలంగాణ ప్రజాప్రతినిధుల నుంచి వారానికి రెండు సిఫార్సు లేఖలు స్వీకరిస్తామని సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని టీటీడీ ఈవో శ్యామలరావు ఖండించారు. సామాజిక మాధ్యమాల్లో టీటీడీపై జరిగే అసత్య ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. ఇక ఆన్?లైన్, ఆఫ్ లైన్ కింద ప్రస్తుతం కేటాయించే శ్రీవాణి దర్శన టిక్కెట్ల కోటాను ఎట్టి పరిస్థితుల్లోనూ పెంచే ఉద్దేశం లేదని ఈవో తేల్చి చెప్పారు. ఇటీవల తెలంగాణ మాజీ మంత్రి శ్రీనివాస గౌడ్ తిరుమలలో చేసిన వ్యాఖ్యలపై న్యాయ సలహా కోరామని, నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వ హయాంలో శ్రీవారి పరకామణిలో జరిగిన దోపిడీ కేసుకు సంబంధించి విజిలెన్స్ అధికారులు విచారణ పూర్తి చేశారని, త్వరలో నివేదిక అందజేస్తారని చెప్పారు. డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో 31 మంది భక్తులు టెలిఫోన్ ద్వారా ఈవోకు పలు సూచనలు, ఫిర్యాదులు అందజేశారు. శ్రీవారి ఆలయంలో మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలువురు ఈవోకు ఫిర్యాదు చేశారు. వైకుంఠ ద్వార దర్శనాలకు విస్తృత ఏర్పాట్లు: వైకుంఠ ఏకాదశికి పకడ్బందీగా ఏర్పాట్లు చేసామని జనవరి 10వ తేదీ నుంచి 19వ తేదీ వరకు 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు ఉంటాయని, జనవరి 9వ తేదీ ఉదయం 5 గంటల నుంచి 10, 11, 12వ తేదీలకు సంభందించి 1.20 లక్షల ఎస్?ఎస్?డీ టోకన్లను తిరుపతిలోని 83, తిరుమలలోని 9 కౌంటర్లు ద్వారా మంజూరు చేస్తామని ఈవో తెలిపారు. ఆ 10 రోజులకు సంభందించి ఇప్పటికే 1.40 లక్షల రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు, 19,500 శ్రీవాణి దర్శన టికెట్లను భక్తులు ఆన్?లైన్?లో కొనుగోలు చేసారని చెప్పారు. ఆ 10 రోజులు దాతలను కూడా రూ.300 ప్రవేశ దర్శన క్యూ లైన్?లో మాత్రమే అనుమతిస్తామని, జనవరి 8వ నుంచి 19వ తేదీ వరకు దాతలకు గదుల కేటాయింపు రద్దు చేసినట్లు చెప్పారు.

సిఫార్సు లేఖలు స్వీకరించబడవు

వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత ఉంటుందని, విఐపీ బ్రేక్ దర్శనా